సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 98 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 07.08.2025



## అనుష్క శెట్టి ఘటికురాలు

దుమ్మురేపుతున్న ఘాటీ ట్రైలర్

4 లో



# రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..

- ఇందిర మహిళా శక్తితో ఆర్థిక భరోసా
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :**

కోటి మంది మహిళలను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు కలెక్టరేట్ ముందు కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ రూ.2 లక్షల ఋణంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్‌ను బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ పీడీ, ఎల్డీఎం, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి రుచికరంగా ఉందని ఎస్‌హెచ్‌జీ మెంబర్ మంజులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని, మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు. వవిత టీ స్టాల్ లో కేవలం టీ అమ్మకం ఒక్కటే కాదని, డిమాండ్ కు తగ్గట్టుగా చేతి ఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏపీడీ, డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ సేవలు మరవలేం

- తెలంగాణ సిద్ధంత కర్తకు ఘనంగా నివాళి

3 లో



wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# రిలే దీక్షలకు పెరుగుతున్న మద్దతు

**జనగామ, మన చౌరాస్తా :** గానుగుపహాడ్, చీటకోడూర్ వాగుపై వంతెనల నిర్మాణం పూర్తిచేయాలనే డిమాండ్‌తో రిలే నిరాహార దీక్ష చేస్తున్న యాసారపు కరుణాకర్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. బుధవారం పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సంఘం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్ మాట్లాడుతూ జనగామ మండలంలోని ఆరు గ్రామాలు, రఘునాథపల్లి మండలంలోని నాలుగు గ్రామాల ప్రజలు చీటకోడూర్ వాగు మీదుగా జనగామ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. గత సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా వంతెన పూర్తిగా ధ్వంసమైందన్నారు. మూడు, నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ వంతెన నిర్మాణం ప్రారంభించలేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల రాకపోకలు, విద్యార్థుల ప్రయాణాలు, అత్యవసర పరిస్థితులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణం స్పందించి వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో సంపత్, కుమార్, యాకన్న, గౌస్, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.










# ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం

- ఫర్టిలైజర్ షాపు, సీహెచ్‌సీ, కేజీవీబీ సందర్శన
- సరిపడా యూరియా స్టాక్ పెట్టుకోవాలి
- బచ్చన్నపేటలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని, అలాగే ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. ముందుగా మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి ఇప్పటి వరకు జరిగిన యూరియా అమ్మకాలను, అలాగే ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలను అమ్ముతున్నారో పరిశీలించారు. యూరియా తీసుకెళ్లిన ఒక రైతుకు వ్యవసాయ అధికారి ద్వారా ఫోన్ చేపించి యూరియా కొనుగోలు మీద అభిప్రాయం తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కలెక్టర్ వెళ్లి యూరియా నిలవలను పరిశీలించి ఎప్పటికప్పుడు యూరియాను తెప్పించుకోవాలన్నారు. అనంతరం సీహెచ్‌సీని సందర్శించి వైద్య సిబ్బంది రిజిస్టర్ ను తీసుకోని అందులో ఉన్న వారి పేర్లను ఒక్కొక్కరిని పిలుస్తూ.. డ్యూటీకి వచ్చారా లేదా అని చెక్ చేశారు. రాత్రి పూట కనీసం ఇద్దరూ డాక్టర్లు డ్యూటీ చేయాలన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఓపీకి వచ్చే ప్రతీ ఒక్కరికీ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య టెస్టులు చేయాలన్నారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇప్పటి వరకు ఎంత ఖర్చు అయ్యింది.. ఇసుక, మొరం ఎంత పట్టింది.. ఎంత తీసుకుంటున్నారు అని లబ్ధిదారుడిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చివర గా కేజీవీబీని సందర్శించి పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. బాగా చదువుతున్నారా... ఏ సబ్జెక్ట్ లో మార్కులు ఎలా వస్తున్నాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఈ కేజీవీబీ నుంచి తక్కువ మార్కులు స్కోర్ చేసారని, ఈసారి అత్యధిక మార్కులు వచ్చేలా టీచర్లు, విద్యార్థులు కష్ట పడాలన్నారు. అనంతరం వంట గదిని, స్టోర్ రూమ్ కి వెళ్లి వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యతతో కూడి ఉన్నాయా లేదా అని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసీల్దార్, వైద్య, విద్య అధికారులు ఉన్నారు.

# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం అధికారులు అంకిత భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో పింకేష్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాసంస్థల పనితీరును వయోజన విద్యాశాఖ సంచాలకులు ఉషారాణితో కలిసి విద్యాశాఖ జిల్లా అధికారులు, మండల విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండల విద్యాధికారులు విద్యా సంస్థలన్నింటిని పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. వారి పరిధిలోని పాఠశాలలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాఠశాలలు పర్యవేక్షించి, సంబంధిత సమాచారాన్ని జిల్లా కార్యాలయానికి తెలియజేయాలని అన్నారు. ఏవిధమైన సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించుకోవడం ద్వారా విద్యార్థులకు వసతుల కల్పనతో ఉత్తమ ఫలితాలు రాబట్టు వచ్చునన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందరికి చేరినది లేనిది అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించామన్నారు. ఇంకా ఎక్కడైనా ఏ సమస్యలున్నా ఆలస్యం చేయకుండా తెలిజేయలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మార్గ నిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు.



దేవిధంగా విద్యాసంస్థలను మరింత మెరుగుపరుచుకునేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. సమీక్ష సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ సత్యమూర్తి, విద్యాశాఖ అధికారులు భోజన్న, రాజు, బాలికల పరిరక్షణ అధికారి గౌసియా బేగం, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ ఓ వరం

**జనగామ, మన చౌరాస్తా :** చదువు మధ్యలో ఆపిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను బుధవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ ఇంటర్ సులభంగా పూర్తి చేయవచ్చన్నారు. వయస్సు తో సంబంధం లేకుండా ఓపెన్ స్కూల్లో 14 ప్లస్ వయస్సు ఉన్న వారు ఎస్ఎస్సీకి, 15 ప్లస్ వయస్సు ఉన్న వారు ఇంటర్ కు అర్హులే అని తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు సులభంగా ఉంటాయని, విద్యార్థులు పరీక్షకు సిద్ధం కావడానికి తగినంత సమయం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ అనగోని సదానందం, డీఆర్డీఏ పీడీ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్టు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు యువకులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు పాలకుర్తిలోని ఖుషి గుట్ట ఏరియాలో కొంతమంది యువకులు గంజాయి సరఫరా చేస్తున్నారు. పక్కా సమాచారంతో ఎస్ఐ పవన్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి గంజాయి అమ్ముతున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వారు స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శబరినాథ్, గోవింద శ్రీనాథ్, స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామానికి చెందిన గుండె నవీన్, పాలకుర్తి మండలం గూడూరుకు చెందిన గుగ్గిళ్ల ప్రవీణ్, గుండమల్ల సంపత్, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన చీటూరి శ్యామ్, పాలకుర్తి గ్రామానికి చెందిన బండారి అఖిల్‌గా గుర్తించారు. వీరంతా ఒక గ్రూపుగా ఏర్పడి గంజాయి తీసుకువచ్చి అమ్మకం, కొనుగోలు చేస్తున్నారు. తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి అధిక డబ్బులకు ఆశపడి యువత మత్తుకు బానిసలు అయ్యే విధంగా చేస్తున్నారు. వారందరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1.3 కేజీల ఎండు గంజాయి, బైక్, 6 మొబైల్స్ లను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. ఏడుగురు వ్యక్తులను రిమాండ్ కు పంపించారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**చేర్యాల, మన చౌరాస్తా :** త్యాగాలు, పోరాటాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. సీపీఐ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 22 వరకు జరుగబోయే సీపీఐ 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ కార్యాలయంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన కష్టజీవులకు ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రజా ఉద్యమాల పార్టీ అని, ఇది దేశంలోని పేదలకు, శ్రామిక వర్గాలకు అండదండగా నిలిచిన రాజకీయ శక్తి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న 4వ మహాసభలు ప్రజా సమస్యలపై చర్చించే ఒక ముఖ్యమైన వేదిక అవుతాయని తెలిపారు. సీపీఐ నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సుంకోజు రజిత, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, దాసరి హరిబాబు, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ సార్‌కు ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అందరికి ఆదర్శప్రాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## మహనీయులకు కవుల నివాళి

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా జనగామ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి వేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహించగా కవులు కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జయశంకర్ సార్ అనేక పుస్తకాలు రాశారని, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేస్తూ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కవులు కళాకారులు తీర్మానించారు. మలి దశ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద అనే గద్దర్ రాసి పాట ప్రజలను ఉద్యమంలో పాల్గొనేలా చేసిందని అన్నారు. ప్రజా సమస్యలపై నాడు గద్దర్ కలం గళం నేటికి జనబాహుళ్యంలో నేటికి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, వేదిక అధ్యక్షుడు జి.కృష్ణ, కోశాధికారి అయిలా సోమనర్సింహాచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్ట బత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్, గుండె కనకయ్య, గొలుసుల నర్సయ్య, బత్తిని అశోక్, కె.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.





## భజరంగ్‌కు జాతీయ అవార్డు



**నల్లగొండ, మన చౌరాస్తా :** నల్లగొండ సాక్షి సీనియర్ ఫొటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ జాతీయ స్థాయి అవార్డు దక్కింది. ఫొటో అకాడమీ ఆఫ్ ఇండియా, ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన ఉత్సవాలు 2025 సందర్భంగా నిర్వహించారు. ఈ పోటీల్లో భజరంగ్ ప్రసాద్ తీసిన ట్రైబల్ ట్రెడిషన్ ఫొటో అవార్డుకు ఎంపికైనట్టు ఫౌండర్ చైర్మన్, సెక్రటరీ టి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 18న విజయవాడ మహాత్మా గాంధీ రోడ్ ఎంబీవీకే బాలోత్సవ్ భవన్‌లో అందజేయనున్నట్లు తెలిపారు.

## ఎస్టీఎఫ్ఐ రజితోత్సవ ప్రతినిధిగా రంజిత్ కుమార్



**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 8, 9, 10వ తేదీల్లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తా మహానగరంలో జరిగే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (STFI) రజితోత్సవ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతినిధిగా టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ హాజరుకానున్నారు. ఈ రజితోత్సవ మహాసభల్లో 'జాతీయ విద్యా విధానం 2020' పై జరిగే చర్చల్లో పాల్గొంటారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఎస్ టి ఎఫ్ ఐ మహాసభలు జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో జరుగుతాయి. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలను కూలంకషంగా చర్చించి విద్యారంగానికి ఉపయోగపడే ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారుగా 37 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ ప్రత్యేక అధికారి పింకేష్ కుమార్




**జనగామ, మన చౌరాస్తా :** పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పింకేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావుతో జిల్లాలో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే కార్యక్రమాలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నిర్మూలనకు వార్డుల్లో ఫాగింగ్ నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రధానంగా జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, లింగాలఘణపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించి డ్రైడే నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఎస్ఎస్‌జి మెంబర్లు, మల్టీపర్పస్ వర్కర్లు టీంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు , పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పూలకుండీలు, ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

## బీజేపీని గెలిపించండి



**చేర్యాల, మన చౌరాస్తా :** స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ కోరారు. బుధవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నాగపురిలో సంజీవులు గౌడ్ అధ్యక్షతన మండల ఉపాధ్యక్షుడు కేతోజు చంద్రశేఖర చారి ఆధ్వర్యంలో బీజేపీ తలపెట్టిన మహాయాన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బూత్ అధ్యక్షులతో కలిసి నరేంద్ర మోడీ గ్రామపంచాయతీలకు ఇస్తున్న నిధులు, కేంద్ర పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాగపురి బీజేపీ నాయకులు కేతోజ్ సాయికుమార్ చారి, ఆవుల సందీప్, ఆవుల నవీన్ కుమార్, దేవులపల్లి శ్రీకాంత్, సట్టా మల్లికార్జున్, కూరాకుల అర్జున్, చెన్నమల్లు రాజు, బండ కింది నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా ట్రోల్స్‌కు లైట్ తీసుకుంటా : చిరంజీవి

సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పుడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటాలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొంగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకొచ్చాడు.






# ఘటికురాలు

## దుమ్మురేపుతున్న ఘాటీ ట్రైలర్

'పది మంది బతుకులను నాశనం చేసే బతుకు బతుకా?.. ఘాట్లు ఘాటీలవి.. వచ్చే తరాలవి.. వాళ్లవి వాళ్లకిస్తాం.. అడ్డొచ్చే వాళ్ల నెత్తురుతో కడిగిస్తాం' అంటూ హీరోయిన్ అనుష్కశెట్టి పలికిన ఈ పవర్‌ఫుల్ డైలాగులను వింటే ప్రేక్షకులకు పూనకాలే. అలాంటి శక్తిమంతమైన పాత్రలో నటిస్తూ సరికొత్త సినిమాతో స్వీటీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. గతేడాది నవంబరులోనే విడుదలైన గ్లింప్స్ తో అంచనాలను క్రియేట్ చేసిన ఆ సినిమా ఘాటీ. తాజాగా బుధవారం సినిమా నిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చింతకింది శ్రీనివాసరావు రాసిన కథతో అనుష్కశెట్టి, విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రల్లో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఫ్యాన్‌ఇండియా లెవల్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బ్రిటీష్ హయాంలో రోడ్లు నిర్మించిన ఘాటీలు గంజాయి స్మగ్లర్లుగా ఎలా మారారు అనే కథాంశంతో ఈ సినిమా రూపొందింది. మాదకద్రవ్యాల మాఫియా నేపథ్యంలో యాక్షన్, క్రైమ్ థ్రిల్లర్‌గా పవర్‌ఫుల్ ప్యాకేజీగా కనిపిస్తోంది. ఈ చిత్ర ట్రైలర్‌లో అనుష్క రెండు పార్శ్వాలున్న పాత్రలో ఆకట్టుకున్నది. ఓవైపు చలాకీయైనా యువతిలా, మరోవైపు శత్రువుల ఆటకట్టించి రుద్రతాండవం చేసే నారీగా అభిమానులను ఉర్రూతూలుగించేలా చేసింది. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి సినిమాల్లో అనుష్క చూపించిన నటనస్థాయిలో ఘాటీ సినిమా చేలరేగిందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కథను నడిపించిన విధానం, ట్రైలర్‌లో చూపించిన విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. 'సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటాదో చూద్దురుగానీ' వంటి పవర్‌ఫుల్ డైలాగ్స్ హైలైట్‌గా నిలిచాయి. ఈ సినిమాలో రమ్యకృష్ణ, జగపతిబాబు, చైతన్యరావు, రవీంద్ర విజయ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఘాటీ సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్ విడుదలైన కొద్దిసేపట్లోనే సోషల్ మీడియాలో భారీ వ్యూస్‌ను, లైక్‌లను సంపాదించుకుంది. ఈ సినిమాతో అనుష్క మరోసారి తన సత్తా చాటుకుంటుందని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

- ఎం.ఎం.కుమార్



# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.